కథలు

# స్మార్ట్ జీవితం



– డా.లక్ష్మీ రాఘవ

**Smart Jeevitham** - Kathalu
by **Lakshmi Raghava**

First Edition: October, 2018

© Author

For Copies & Address :
**Lakshmi Raghava**
3-99 Appagari Street,
Kurabalakota -517 350.
Chittoor Dist. AP
Ph: 94401 24700
email: lkamakoti@gmail.com

Copies: 500

Book Price : Rs. 100/-

Book Publishing Works:
**JV Publications**
jyothivalaboju@gmail.com

DTP & Type Setting:
**K. Ravi Prabha**,
Cell: 96666 08835

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.44

*for Copies:*
**Jyothivalaboju**
Phone: 80963 10140

& All Major Book Shops

# ఇదీ వరస...


| | | |
|---|---|---|
| 1. | కోరిక | 13 |
| 2. | అవసరం | 19 |
| 3. | ఝాన్సీ | 25 |
| 4. | శరణాలయం | 31 |
| 5. | ఎంక్వయిరీ | 38 |
| 6. | శుచి | 42 |
| 7. | అపాత్రదానం | 48 |
| 8. | కలలు | 54 |
| 9. | నిఘా | 58 |
| 10. | చిదంబర రహస్యం. | 64 |
| 11. | అయిష్టం | 67 |
| 12. | నాన్న డైరీ | 72 |
| 13. | కరువుసీమలో అతివృష్టి | 78 |
| 14. | లోకులు | 82 |
| 15. | మారిన మజిలీ | 85 |
| 16. | చివరకు ఇదీ | 92 |
| 17. | అమ్మకు ప్రేమతో | 98 |
| 18. | స్మార్ట్ జీవితం | 101 |
| 19. | గతం గతః | 105 |
| 20. | నీతి | 111 |
| 21. | ఎలాటి మార్పు | 115 |
| 22. | పుష్పయాగంలో | 120 |
| 23. | నాడు నేడు | 123 |

## చిన్న కథలు


| | |
|---|---|
| 24. నిక్కరు | 128 |
| 25. ఆపద్బాంధవుడు | 129 |
| 26. సంబంధం | 131 |
| 27. వెక్కిళ్ళు | 133 |
| 28. ఇదే! | 134 |
| 29. అమెరికాలో ధ్యానం | 136 |
| 30. ఆహా! ఏమి ఆ భక్తి! | 138 |
| 31. నిర్మాల్యంలో అమూల్యం | 139 |
| 32. కాలం మారింది చాలా | 142 |

# కోరిక

ఉదయం పదకొండు గంటల సమయం.

భర్త సురేష్ ఆఫీసుకీ, కొడుకు రాహుల్ స్కూలుకీ వెళ్ళారు.

పొద్దున్న హడావిడి అంతా ముగిశాక తీరికగా ఆ రోజు న్యూస్‌పేపర్ తీసుకుని ఇంటి ముందు వరండాలో వున్న బెత్తం కుర్చీలో కూర్చుని వార్తలు చదువుతూంది నీరజ. అక్కడ కూర్చోవడం ఇష్టం నీరజకు.

ఇంటి ముందు వున్న పూలతోటలో కంటికి ఆనందాన్నిచ్చే క్రోటను మొక్కలు కాంపౌండ్ ఆనుకుని వుంటే, వాటి ముందు వివిధ రకాల సీజనల్ పూలమొక్కలు, రెండు రకాల చేమంతుల మొక్కలు, బంతి మొక్కలూ విరబూసి వున్నాయి. వరండా మెట్లకు ఇరువైపులా వున్న పూలకుండీలు, గేటు నుండి లోపలకు వచ్చే దారి కిరువైపులా నాటిన లిల్లీ మొక్కలు ఎంతో తీరుగా వున్నాయి.

ఇలా ఇంటి ముందు ఖాళీ జాగా వున్న ఇల్లు కావాలనే నీరజ కోరి ఈ ఇంటిని ఎంచుకుంది. ఇల్లు చిన్నదే కానీ పెరడు కూడా పెద్దగా వుంది. ట్రాన్స్‌ఫర్

అయిన ప్రతిసారీ అద్దె ఇల్లు కోసం ముఖ్యంగా చుట్టూ స్థలం వున్న ఇంటి కోసం వెదుకుతుంది నీరజ. మొక్కలంటే ఇష్టం తనకు.

పెరట్లో కూడా పారిజాతం చెట్టు, దాని చుట్టూ వున్న చిన్న అరుగు చాలా నచ్చింది. జామచెట్టు, దానిమ్మ, నిమ్మ చెట్టూ వున్నాయి. సాయంకాలం కొడుకు స్కూల్ నుండి వచ్చేలోగా మొక్కలకు నీళ్ళు పడుతుంది నీరజ.

ఇల్లు మాత్రం చిన్నదే! బయట ఒక చిన్న వరండా, లోపలకు పోగానే ఒక హాలు, ఒక పక్కగా బెడ్‌రూము, ఇంకో వైపు కొంచెం పెద్దదే అయిన వంటిల్లు, చిన్న స్టోర్ రూమ్‌లాటి మరో గది. దాటి బయటకు వెడితే ఒక పక్కగా బాత్‌రూమ్, లెట్రిన్ వుంటాయి. తరువాత పెరట్లోకి వెళ్ళటమే! అటాచ్డ్ బాత్‌రూమ్ లేకపోవడం బాగా ఇబ్బందే అయినా వున్నది ఆలూ, మొగుడూ, ఒక బాబు అంతే కాబట్టి సర్దుకుంటున్నారు.

అది చిన్న టౌను అయినా ఫ్లాట్ కల్చర్ వచ్చేసింది. ఫ్లాట్స్‌లో వుంటే ఇంత పచ్చదనం ఉండదని ఎప్పుడూ ఇండిపెండెంట్ ఇల్లు కోసం వెదుకుతారు నీరజా వాళ్ళు.

కానీ ఇంకో రెండునెలల్లో ఈ ఇల్లు కూడా ఖాళీ చెయ్యాలంటే బేజారుగా వుంది నీరజకు.

పేపర్ చదవటం పూర్తి అయ్యాక పేపరూ, కాఫీ కప్పూ తీసుకుని లోపలకు వెళ్ళబోతూ గేటు చప్పుడు అయినట్టయితే తలతిప్పి వెనక్కి చూసింది.

ఒక ముసలాయన గేటు తీస్తూ కనిపించాడు.

"ఎవరూ?" అంది.

ఆయన చొరవగా లోపలకు వస్తున్నాడు.

"ఎవరండీ?" కొంచెం రెట్టించి అడిగింది.

"అమ్మా, ఇల్లొకసారి చూడాలని వస్తున్నానమ్మా" అన్నాడు దగ్గరగా వస్తూ.

"ఈ ఇల్లు మేమే ఖాళీ చేస్తున్నాము. కానీ వేరే వారికి బాడుగకు ఇవ్వరండీ..."

"తెలుసమ్మా!" అన్నాడు వరండా మెట్లు ఎక్కుతూ.

"తెలుసా? ఈ ఇల్లు ఫ్లాట్స్ కట్టడానికి ఒప్పందం జరిగిందని ఓనరు ఖాళీ చెయ్యమన్నాడు. మేము ఒకటవ తేదీన ఖాళీ చేస్తున్నాము..."

# శరణాలయం

పొద్దున్నే ఇంటిముందు నీళ్ళు చల్లుదామని బయటకు వచ్చిన కళావతికి ఇంటిముందు అరుగుమీద ఎవరో కూర్చున్నట్టు అనిపించింది.

"ఎవరూ?" కొంచెం పెద్దగొంతుతోనే అడిగింది.

"అమ్మా..." తరువాతి మాటలు వినిపించలేదు. నూతిలోంచి వచ్చినట్టు వున్నాయి.

"ఎవరయ్యా?" కొంచెం దగ్గరికి వెళ్ళింది కళావతి.

"అమ్మా! అందరూ వుండి అనాధను. ఇంకేమీ అడగవద్దు" చిన్నగా వినిపించాయి అతని మాటలు.

నిశితంగా చూస్తే కొద్దిగా చిరుగులు వున్న శాలువా కప్పుకుని గొంతుక కూర్చున్న ముసలాయన!

"ఇంత చలిలో ఎలా వచ్చావయ్యా? మంచు కురుస్తోంది, లోపలకు రా" ఆప్యాయంగా పిలిచింది కళావతి. ముసుగు తొలగించి చెయ్యి చాచాడతను.

చెయ్యి పట్టుకుంటే చల్లగా వణుకుతూ వుంది. చెయ్యి ఆసరా ఇస్తూ లోపలకు తీసుకువచ్చింది కళావతి.

వంటింట్లో వున్న బొగ్గుల కుంపటి తెచ్చి అతని ముందర పెట్టింది. చేతులు నిప్పులమీద తిప్పి ముఖాన్ని కాచుకున్నాడతను.

చలి ఎక్కువగా వుండే జనవరి నెలలో ఎప్పుడూ బొగ్గుల కుంపటి ముట్టించి పెట్టడం వలన ఇల్లు వెచ్చగా వుంటుందని అలా చేస్తుంది కళావతి.

అతన్ని కొంచెంసేపు అలా వదిలేసి, ఇంటి ముందు కల్లాపి చల్లి వచ్చింది.

"తాతా! వేణ్ణీళ్ళు వున్నాయి ముఖం కడుక్కు రా, వెనక పెరట్లో బాత్‌రూమ్ వుంది. పళ్ళపొడి డబ్బా కూడా వుంది."

"సరేనమ్మా" మెల్లిగా లేచాడతను.

అనారోగ్యంతో వున్నాడు బాగా చూసుకోవాలి అనుకుంది కళావతి.

అలా ఆ ఇంటికి వచ్చాడు రామయ్య తాత. ముసలి వయసులో తండ్రిని వద్దనుకున్న కొడుకుల గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు ఆయన.

ఆయనను చూస్తూ తన గతాన్ని గుర్తుకు తెచ్చుకుంది కళావతి.

ముప్పయ్ ఏళ్లకే మొగుడు పోయి అత్తగారింట ఆదరణ లేక పుట్టిల్లు చేరింది. బిడ్డలు లేనిది ఎంతో మేలైంది.

కానీ విధిలేక పుట్టిల్లు చేరిన ఆడపిల్ల జీవితం ఎలా ఉండాలో అలాగే వుండేది. ఇంట్లో ఒక మనిషి ఎక్కువైందని వదినకు కోపం!

ఇంట్లో ఏమి జరిగినా భార్య మాటకు ఎదురు చెప్పే అలవాటు లేని అన్న... దీనితో ఇంట్లో ఎంత పని చేస్తున్నా వదిన సూటిపోటీ మాటలు పడలేక ఆ ఇంటి నుండి బయట పడదామనుకుంది. ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది. తనకున్న ఒకే ఒక జత కమ్మలు కుదవపెట్టి, ఎదురింటి టైలరు దగ్గర ఒక పాత కుట్టు మిషను తీసుకుంది. చిన్నప్పుడు కొంచెం నేర్చుకున్న కుట్టుపని ఇంకాస్త మెరుగులు దిద్దుకుంటే జీవనం గడుస్తుందన్న భరోసాతో అన్న ఇంటినుండి బయట పడింది.

"ఎక్కడకు వెడతావు?" అని అడిగిన పాపాన పోలేదు ఇంట్లో. పక్క ఇంటివారి సాయంతో మరో వాడలో ఒకింట్లో మెట్లకింద చిన్న గదిని మాట్లాడుకుని అందులో

# చిదంబర రహస్యం

**కా**రు శబ్దం విని వీధి తలుపు తీసింది కమల.

కారు పార్క్ చేసి గేటు మూసి లోపలకు వచ్చాడు చిదంబరం.

"ఈ రోజేమిటి ఇంత ఆలస్యం అయ్యింది?" కమల ప్రశ్నకు సమాధానంగా,

"ఆ... కొద్దిగా పనిపడిందిలే..." అన్నాడు.

"ఈ మోడీగారి పెద్దనోట్ల రద్దేమో గానీ మనకు నెత్తిమీద కూర్చుంది."

"అలా మాట్లాడకూడదు కమలా! ఆయన చేస్తున్న పనికి మనవంతు సహాయం అనుకోవాలి. అంతే..." అంటూ టవల్ తీసుకుని బాత్‌రూమ్‌లో దూరాడు చిదంబరం.

చిదంబరం బ్యాంకు మానేజరుగా పని చేస్తున్నాడు. ఇంకో నాలుగు నెలల్లో రిటైర్మెంటు వుంది. రిటైర్మెంట్ దగ్గర పడుతూందని తన సొంతవూరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. చేసే పని కష్టంగా కాకుండా ఇష్టంగా చేసే తత్వం అతనిది. బ్యాంకు విషయంలో వూరి వారందరికీ ఎంతో దగ్గర అయినాడు.

నవంబరు 8న పెద్దనోట్ల రద్దు, రెండు రోజుల బ్యాంక్ బందు తరువాత

పాత నోట్లు మార్చుకునే అవకాశం ఇవ్వడంతో, వాటి కోసం జనం క్యూలో నుంచుని పడే అవస్థలను సులభం చెయ్యడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు బ్యాంక్ స్టాఫ్ అంతా. బ్యాంకుకు వచ్చిన డబ్బులు అయిపోయేదాకా పంచినా 'డబ్బులు అయిపోయాయి' అని కౌంటరు మూయగానే సహనం కోల్పోతున్న ప్రజలను చూసి జాలిపడేవాడు చిదంబరం.

గంటల కొద్దీ క్యూలలో నించున్నవారి కష్టానికి ఆ మాత్రం అసహనం సహజమే అన్న ధోరణి చిదంబరానిది. ఒక్కోసారి స్టాఫు కూడా అసహనం ప్రదర్శించేవారు. డ్యూటీ చెయ్యడమే మన కర్తవ్యం అని వారికి నచ్చచెప్పేవాడు చిదంబరం.

ఇంకా నేరుగా మేనేజరు క్యాబిన్‌లోకి వచ్చే పెద్ద ఖాతాదారులతో కూడా కొన్ని చిక్కులు వచ్చేవి. ఎందుకంటే వారు డబ్బులు విత్ డ్రా చెయ్యడమే కాకుండా తమ అనుచరులను కూడా తీసుకువచ్చి మనీ ఎక్స్‌ఛేంజ్ చెయ్యమని అడిగేవారు. క్యూలో నుంచోకుండా మేనేజరు రూమ్‌లోనే డబ్బు ఎక్స్‌ఛేంజ్ జరుగుతూ వుందని గొడవ పెట్టుకున్నాడు క్యూలో నుంచున్న వ్యక్తి ఒక రోజు. నిజమే! పొద్దున్న నుండీ తిండీతిప్పలూ లేకుండా క్యూలో నుంచున్నవారికి మేనేజరు రూమ్‌లో జరుగుతూన్నదంతా అద్దాలలో కనిపిస్తూ వుంటే వొళ్ళుమండదూ!

పెద్ద ఖాతాదారులనూ, రాజకీయ నాయకులనూ, పోలీసు డిపార్ట్‌మెంటు వాళ్ళను పోగొట్టుకోలేక క్యూ లైనువాళ్ళ న్యాయానికి జవాబు చెప్పలేక సతమతమయ్యేవాడు చిదంబరం.

క్యాష్ రాగానే స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచడం, లెక్కలు రాసుకోవడం, కౌంటర్లకు సప్లయ్ చెయ్యడం... ఒక్కోసారి లంచ్ టైము కూడా దాటిపోయేది.

బ్యాంకు ఆవరణలో జరిగే వివిధ సంఘటనలను భార్య కమలతో చెబుతూ భోజనం ముగించేవాడు రోజూ.

ఒక రోజు క్యూ లైన్‌లో డబ్బు దొంగతనం కాబడ్డ ఒక ముసలామె, కూతురి పెళ్ళికి దాచుకున్న డబ్బు రెండున్నర లక్షలు సరిపోవని వాపోయిన తండ్రి, తండ్రి లేని కుటుంబంలో చెల్లి పెళ్లికి డబ్బుసాయం చేసే అక్కకు పెళ్లి కోటా కింద డబ్బు ఇవ్వలేని పరిస్థితి! ఒకాయన ఎ.టి ఎం. క్యూలో నుంచుని గంటన్నర తరువాత తన ఖాతాలో డబ్బులు ఎవరో డ్రా చేసేసారన్న షాకుతో తెలివితప్పి

# చివరకు ఇదీ...

అమ్మా, నాయనా యాక్సిడెంట్‌లో పోవడంతో 15 ఏళ్ల శీనుకు వచ్చిన కష్టం అంతా ఇంతా కాదు.

పోస్టుమార్టం కొరకు పోలీసుల చుట్టూ, డాక్టర్ల చుట్టూ ప్రతి చిన్న విషయానికీ తిరగటమే కాదు, ప్రతి చిన్న విషయానికీ చెయ్యి చాపే ఆస్పత్రి సిబ్బంది తీరుకూ బుర్ర తిరిగిపోయింది.

ఒంటరివాడైపోయినాడు. పనిచేసే చోట పనికి సరిగ్గా రాలేదని రావద్దు పొమ్మన్నారు.

పక్క గుడిసెలో రంగమ్మక్క దినామూ ఇంత కూడు పెట్టింది. తల్లిదండ్రుల చావుకి ప్రభుత్వం ఇస్తానన్న పరిహారం డబ్బుల కోసం తిరిగి తిరిగీ అలసి పోయాడు. వారసుడు మైనరు అన్నది అడ్డుపెట్టుకుని మునిసిపల్ ఆఫీసువాళ్ళు కొంచెం డబ్బులు ఇచ్చి 'ఇంక ఇంతే' అని చెప్పేసినారు. వాళ్ళు పెట్టిన తిప్పలు భరించలేక వేసారిపోయినాడు శీను.

"రంగమ్మక్కా! కొన్ని రోజులు తాతావాళ్ళ కాడికి పోయి వస్తా" అని పక్కింటి రంగమ్మక్కకు చెప్పినాడు.

యాభై రూపాయిలు చేతిలో పెడుతూ "అట్లాగే పోయిరా శీనూ! వచ్చినాక ఏదైనా చూసుకోవచ్చు" అంది ధైర్యం చెబుతూ.

ఆ రోజే బస్సు ఎక్కి గుడిపల్లెలో దిగినాడు శీను.

తాతావాళ్ళ ఇంటికి వెడితే అవ్వా, తాత ఇద్దరూ ముసలివయసుతో ఒళ్ళు బాగాలేక వుండటం చూసి మనసు బేజారు అయ్యింది.

శీనును చూడగానే కొడుకుని తల్చుకుని బాగా ఏడ్చినారు ముసలోళ్ళు ఇద్దరూ.

"యాక్సిడెంటు అయినప్పుడు వచ్చి చూసేదానికి కూడా కాలేదురా. ఏమాయె చెప్పు" అని అడిగినారు.

శీనువాళ్ళ గుడిసెలదగ్గర వున్న ఐదు కుటుంబాలు కలిసి ఒక సుమోను మాట్లాడుకుని తిరుపతికి పోదామని ప్రయాణం అయినారు. శీను పనిచేసే చోట సేటు ఒప్పుకోకపోవడంతో శీను వెళ్ళలేకపోయినాడు. బండి పాతది కావడంతో బ్రేకులు సరిగా పడక ఎదురుగా వస్తున్న లారీని గుద్దుకుని అక్కడికక్కడ చనిపోయిన 8మందిలో శీను అమ్మా, నాయనా వుండటం, పోస్టుమార్టం పాట్లు, ప్రభుత్వ పరిహారం కోసం తిరిగిన అగచాట్లు అన్నీ చెప్పుకొచ్చినాడు శీను.

శీను చెప్పడం పూర్తి అయినా ఎంతోసేపు బాధపడిపోయినారు ముసలోళ్ళు. శీనును తమతోనే ఉండమన్నారు.

తాతకు ప్రభుత్వం పెన్షను రావాలని, అది వస్తే నెలకింత అని దుడ్లు వస్తే బాగుండునని వాపోయింది అవ్వ.

"ఇంటికి ఒక్కరికి పెన్షను అని అనినా ఇంటికి ఇద్దరు కూడా పెన్షను తెచ్చుకుంటా వున్నారు. తెల్లరేషను కార్డు కోసరం ఎన్నో అగచాట్లు పడి తెచ్చుకున్నాము. భూములుండే వాళ్ళు కూడా తెల్ల రేషన్ కార్డులు తెచ్చుకుంటారు. పెన్షన్ కోసరం పోతే అరవై ఐదేళ్ళు నిండాల అన్నారు. వయసు సర్టిఫికేటు తెచ్చుకోవాల డాక్టరు దగ్గరకు వెళ్ళమన్నారు. ఆ డాక్టరు పళ్ళు పరీక్ష చేసి

# స్మార్ట్ జీవితం

"మమ్మీ, ఈసారి టూర్‌కు వెడతాను. రేపు నెల వుంటుందంట. డాడీకి చెప్పు" అన్న రాహుల్‌తో "అవసరమా?" అంది అమ్మ రమ్య.

"అవును, లాస్ట్ ఇయర్ సెవెంత్ క్లాస్‌లో వున్నప్పుడు కూడా నన్ను పంపలేదు. ఈసారి ఎడ్యుకేషనల్ టూర్ అట."

"వాళ్ళు అలాగే చెబుతారు. టూర్లలో ఎడ్యుకేషన్ ఏమిటి? జాలీ ట్రిప్పులు అంతే. మీ డబ్బులతో టీచర్స్ ఎంజాయ్ చేస్తారు."

"నీవు టీచర్ అయ్యుండీ అట్లా అంటే ఎలా?"

"టీచర్ అనే చెబుతున్నాను. సరేలే మీ డాడీకి చెబుతాను. ఏమంటారో?"

రాహుల్ పుట్టాకనే డాడీ శ్రీకర్‌కి ఉద్యోగంలో మార్పు రావటం, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగుపడటం జరిగింది. రమ్య కూడా ఒక నర్సరీ స్కూల్‌లో టీచర్‌గా చేరింది. కష్టాలతో మొదలైన వారి జీవితాలు ఈ మధ్యనే మెరుగుపడిన జీవితాన్ని అపురూపంగా ఆస్వాదిస్తున్నారు.

రెండు నెలల క్రితం బోనస్ రావడంతో శ్రీకర్ స్మార్ట్ ఫోను కొన్నాడు.

ముందు వాడుతున్న పాత ఫోను తనకు కావాలని మారాం చేశాడు రాహుల్. అంత చిన్న వయసులో ఫోను అవసరం లేదు అని అంటే తన ఫ్రెండ్స్ దగ్గర ఫోన్లు వున్నాయి అని వాదించాడు రాహుల్.

"నీవు చదివేది స్కూలు. ముందు బుద్ధిగా చదువుకో" అని చీవాట్లు వేశారు. పాత ఫోను రమ్య వాడసాగింది.

ఇప్పుడు టూర్ వెళ్లాలని చాలా వుంది రాహుల్‌కు. సెవెంత్‌లో వుండగా టూర్ వెడతానంటే తాతయ్య జబ్బు పడినాడని వూరికి డబ్బు పంపాలి కాబట్టి టూర్‌కు పంపలేమని అన్నారు.

ఈసారి ఎలాగైనా వెళ్ళాలి. ఎందుకంటే "ఈసారి కూడా నీవు రావు లేరా" అని ఎగతాళి చేశారు ఫ్రెండ్స్.

డాడీ కూడా టూర్ గురించి మాట్లాడలేదు రెండు రోజులైనా.

చిన్నప్పటి నుండీ ఒక్కడే కొడుకని రాహుల్‌ని గారాబంగా చూసుకున్నారు. రమ్య ఉద్యోగం చేయనప్పుడు స్కూలుకి వచ్చి వదలి వెళ్ళేది. ఈ మధ్య స్కూల్ బస్సులోనే వెడుతున్నాడు. సాయంకాలం హెూం వర్క్ చేయడానికి రమ్య సాయం చేసేది.

సెవెంత్ క్లాస్‌కి వచ్చాక శ్రీకర్ మ్యాథ్స్‌లో హెల్ప్ చెయ్యడమే కాదు, చెస్ ఆడటం నేర్పుతూ ఇద్దరూ ఒక గంట కలిసి కూర్చునేవారు. చెస్ అంటే చాలా ఇష్టం ఏర్పడింది రాహుల్‌కి. రాత్రి ముగ్గురూ కలిసి భోజనం చేసి కాస్సేపు టి.వి. చూసేవారు.

కానీ ఈమధ్య కాస్త తేడా వచ్చింది. ఆఫీసు నుండి వచ్చినా శ్రీకర్ స్మార్ట్ ఫోనులో వచ్చిన మెసేజీలనూ, జోకులనూ వినిపిస్తూ రమ్యను కూడా బిజీగా వుంచుతున్నాడు. రాహుల్ స్కూల్ నుండి వచ్చిన తరువాత బయటకు వెళ్లి ఆడుకుంటున్నాడు. హెూంవర్క్ అని ఒత్తిడి లేకుండా వుంది రాహుల్‌కు.

టూర్ గురించి మాట్లాడితే "ఈసారి వీలుకాదులే. నెక్స్ట్ ఇయర్ చూద్దాం!" అన్నాడు శ్రీకర్. రమ్య కూడా పంపుదామని అనలేదు.

ఒక రోజు శ్రీకర్ స్మార్ట్ ఫోన్ కనిపించలేదు.

ఇల్లంతా వెదికారు. దొరకలేదు. ఆఫీసులో మరచిపోయాడేమోనని ఎంక్వయిరీ చేశారు. ఇల్లు, ఆఫీసు కాకుండా ఇతర ప్రదేశాలు గుర్తుకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Smart+Jeevitam**

* * *